

నీటి కుంటల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు :జిల్లాలో పంట నీటి కుంటల నిర్మాణాన్ని వేగంగా పూర్తిచేయడానికి ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం పల్లెపండుగ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో ఐదు వేల పంటనీటి కుంటలు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఇందులో ఇప్పటికే 2,389 పనులను మంజూరు చేసినట్లు తెలిపారు. నిర్దేశించిన పంట నీటి కుంటల నిర్మాణాలను జూన్ చివరినాటికి పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

కార్పొరేషన్ రుణం.. కష్టమే..!

బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు పెద్దఎత్తున దరఖాస్తులు

నేటితో ముగియనున్న దరఖాస్తుల గడువు

అర్హత పక్కన పెట్టి అధికార పార్టీ నేతలు చెప్పినోళ్లకే రుణమా?

ఏలూరు, పశ్చిమలో 3,600 యూనిట్లకు బిసి కార్పొరేషన్ రుణాలు

కాపు కార్పొరేషన్‌కు 1,387, ఇడబ్ల్యుఎస్ కోటా కింద 215 యూనిట్లు

రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకూ రుణ పరిమితి, 50 శాతం సబ్సిడీ

జనరిక్ మెడికల్ స్టోర్ యూనిట్లు 38 మంజూరు

'బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు అర్హతతో సంబంధం లేదా.. అధికార పార్టీ నాయకులు ఎవరికి చెబితే వారికే రుణం ఇవ్వనున్నారా.. ఎవరికి రుణం ఇవ్వాలో ఇప్పటికే నిర్ణయం జరిగిపోయిందా.. దరఖాస్తు చేసుకునే వారికి నిరాశే మిగలనుందా' అంటే అవుననే సమాధానం వస్తోంది. బిసి కార్పొరేషన్ రుణాల మంజూరుకు సంబంధించి గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బిసి కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపిక ఏ విధంగా జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది.



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గత ప్రభుత్వం బిసి, కాపు కార్పొరేషన్ రుణాలను మంజూరు చేయకపోవడంతో జనాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో తాము అధికారంలోకి వస్తే బిసి, కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బిసి, కాపు, ఇడబ్ల్యుఎస్ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నెల పదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరణ సాగుతోంది. ఈ నెల 22వ తేదీ శనివారంతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనుంది. దరఖాస్తులు గడువు పెంచే అవకాశం ఉందని చెబుతున్నప్పటికీ అధికారికంగా మాత్రం ఇంకా ఉత్తర్వులు రాలేదు. బిసి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి ఏలూరు జిల్లాలో 1,900 యూనిట్లు ఏర్పాటుకు రూ.18.10 కోట్లు ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. పశ్చిమగోదావరి జిల్లాకు సైతం 1,900 యూనిట్లు మంజూరు జరిగింది. కాపు కార్పొరేషన్ యూనిట్లు ఏలూరు జిల్లాలో 693, పశ్చిమలో 694 యూనిట్లు మంజూరయ్యాయి. ఇడబ్ల్యుఎస్ కింద మరో 215వ యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. యూనిట్‌ను బట్టి రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకూ రుణం మంజూరు కానుంది. మంజూరైన రుణంలో ప్రభుత్వ 50 శాతం వరకూ సబ్సిడీ ఇవ్వనుంది. రూ.రెండు లక్షల రుణం తీసుకుంటే రూ.లక్ష సబ్సిడీ వర్తిస్తోంది. మిగిలిన యూనిట్లకు ఇచ్చిన సొమ్ములో సగం సబ్సిడీగా ప్రభుత్వం ఇవ్వనుంది. బిఫార్మసీ, ఎంఫార్మసీ చదువుకున్న వారికి జనరిక్ మెడికల్ స్టోర్‌కు సంబంధించి 38 యూనిట్లు మంజూరయ్యాయి. దీనికి రూ.ఎనిమిది లక్షల రుణం ఇవ్వనున్నారు. దీంతో ఎంతోమంది పెద్దఎత్తున కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. అర్హత ఉన్నప్పటికీ బిసి కార్పొరేషన్ రుణం వస్తుందా అంటే జరగుతున్న పరిణామాలు మాత్రం రావనే చెబుతున్నాయి. దరఖాస్తుల గడువు ముగిసిన తర్వాత బ్యాంకర్లు, ఎంపిడిఒ, పట్టణాల్లో అయితే బ్యాంకర్లు, మున్సిపల్ కమిషనర్లు సంయుక్తంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ ఎంపిక పారదర్శకంగా ఉంటుందా అనే అనుమానాలు నెలకొన్నాయి.

లబ్ధిదారుల ఎంపిక ముందే పూర్తయిందా?

బిసి, కాపు కార్పొరేషన్ రుణాల లబ్ధిదారులను గ్రామాల్లోని నాయకులు ముందే ఎంపిక చేసేస్తున్న పరిస్థితి కన్పిస్తోంది. మన గ్రామానికి ఇంతమందికి కార్పొరేషన్ రుణాలు ఇస్తానన్నారని, ఫలనావాళ్లు దరఖాస్తు చేసుకోవాలంటూ నాయకులు లబ్ధిదారులను ముందే నిర్ణయించి దరఖాస్తు చేయిస్తున్నారు. తాము చెప్పిన వాళ్లకు మాత్రమే కార్పొరేషన్ రుణం వస్తుందంటున్నారు. సామాజిక తరగతికి చెందిన (కేస్ట్) సర్టిఫికెట్‌ను సైతం వారే పూర్తి చేయించి అధికారులతో మాట్లాడి చేయిస్తున్నారు. యూనిట్ ఏర్పాటు కూడా అక్కర్లేదన్నట్లు చెబుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే రూ.రెండు లక్షలు కార్పొరేషన్ రుణం మంజూరైతే సబ్సిడీ పోను, మిగిలిన సొమ్ము రూ.లక్ష బ్యాంకర్లకు ముందుగానే కట్టేయాలని చెబుతున్నారు. అప్పుడు బ్యాంకులు రూ.రెండు లక్షలు ఇస్తాయని, బ్యాంకర్లకు ఇచ్చే రూ.లక్షపోను రూ.లక్ష మిగులుతుందని, అది లబ్ధిదారులు తీసుకుని నాయకులు నిర్దేశించిన వాటా వారికి చెల్లించుకోవాలనే చర్చ సాగుతోంది. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం పెద్దఎత్తున కార్పొరేషన్ రుణాలు ఇచ్చినప్పటికీ జన్మభూమి కమిటీలు ఇదేవిధంగా రంగ ప్రవేశం చేసి రుణాల వితరణను పక్కదోవ పట్టించిన పరిస్థితి ఉంది. ఇప్పుడు కూడా అదే తరహాలో కార్పొరేషన్ రుణాల వితరణ పక్కదోవ పట్టే పరిస్థితి రానుందనే చర్చ గ్రామాల్లో నడుస్తోంది. లబ్ధిదారుల ఎంపికలో లాటరీ ప్రక్రియ నిర్వహిస్తే కొంతమేర పారదర్శకత ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కార్పొరేషన్ రుణాలు ముందే నిర్దేశించిన వారికే చేరతాయో.. అర్హులకు దక్కుతాయో తెలియాలంటే కొద్దిరోజులు వేచిచూడాల్సిందే.

బాలికపై హత్యాచార కేసులో

నిందితులకు యావజ్జీవ శిక్ష

ఆరేళ్ల తర్వాత తీర్పు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఎన్నో ఏళ్లుగా నేరాలకు పాల్పడుతూ పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న కిరాతకుడుని అరెస్టు చేయడమే కాకుండా అతనికి యావజ్జీవ శిక్ష పడేలా ఆధారాలు కోర్టుకు అందించి ఏలూరు జిల్లా పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. గుంటుపల్లి హత్యాచార ఘటనలో కిరాతకుడు రాజుకు అతనికి సహకరించిన మరో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష పడింది. అంతేకాకుండా ఎ-వన్ నిందితుడు రాజుకు నందిగామ వీర్లపాడులో జరిగిన మరో ఘటనలో యావజ్జీవ శిక్ష విధించారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ శుక్రవారం సాయంత్రం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. 2019 ఫిబ్రవరి 24వ తేదీన శిర శ్రీధరణి, దవులూరి నవీన్‌కుమార్ కలిసి జీలకర్రగూడెం గుంటుపల్లి గుహల ప్రాంతానికి వెళ్లారు. ఉదయం వెళ్లిన వీరిద్దరు మధ్యాహ్నానికి నవీన్‌కుమార్ రక్తపు మడుగులో పడి ఉండగా అతనితో పాటు వెళ్లిన ధరణి మృతి చెంది ఉంది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు శ్రీధరణి హత్యాచారానికి గురైనట్లు గుర్తించి కేసు నమోదు చేసి నవీన్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఆరేళ్ల క్రితం పోలీసులు వినియోగించారు. మృతురాలి సెల్‌ఫోన్ ఆధారంగా కృష్ణా జిల్లా ఆగిరిపల్లి సమీపంలోని జి.కొండూరు మండలం మాధవరం గ్రామానికి చెందిన పొట్నూరి రాజు (అంకమ్మరావు)ను ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించారు. అయితే అతడిని ద్వారకాతిరుమల పరిసర ప్రాంతాల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణలో ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన తుపాకుల సోమయ్య, అదే ప్రాంతానికి చెందిన తుపాకుల గంగయ్య ఈ కేసులో నిందితులుగా పోలీసులు విచారణలో వెల్లడైంది. వీరిద్దరూ రాజు భార్యకు అన్నలు కావడం విశేషం. బావల సహాయంతోనే రాజు కొన్ని నేరాలకు పాల్పడినట్లు గుర్తించారు. అతని స్నేహితుడైన మైలవరం మండలం ముడిచెర్ల కృష్టారం పంచాయతీకి చెందిన కొమరగిరి నాగరాజు ఈ హత్య అనంతరం రాజుకు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే నలుగురిని అరెస్టు చేసి రిమాండ్ విధించారు. పోలీసుల దర్యాప్తులో అనేక విషయాలు వెల్లడయ్యాయి. రాజు అనే వ్యక్తి షికార్ అంటే జంతువులను వేటాడి వాటిని తినడం, అంతేకాకుండా తోటల్లో పనులు చేస్తూ మారుమూల ప్రాంతాలకు జంటలుగా వచ్చేవారిని బెదిరించి వారి వద్ద ఉన్న సొమ్ములను అపహరించి ఆపై మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతూ ఉంటాడని విచారణలో పోలీసులు గుర్తించారు. ఇతని వల్ల దాదాపు 32 మంది బాధితులు ఉన్నట్లు గుర్తించారు. ఇతనిపై అప్పట్లో పలు సెక్షన్లలో కేసులు నమోదయ్యాయి. ఏలూరు జిల్లా పోలీసులు ఈ కేసును ఛాలెంజింగ్‌గా తీసుకుని నిందితులకు శిక్ష పడే విధంగా సరైన ఆధారాలు సేకరించారు. ఈ కేసు చివరి విచారణ శుక్రవారం ముగిసింది. వాదోపవాదనల తర్వాత పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాజుకు పదేళ్ల జైలు శిక్ష, బాలికపై అత్యాచారానికి పాల్పడినందుకు జీవిత ఖైదు, రూ.పది వేల జరిమానా, హత్య చేసినందుకు జీవిత ఖైదు, రూ.పది వేల జరిమానా, ఆయుధాలు కలిగి ఉన్నందుకు ఐదేళ్ల జైలు, రూ.ఐదు వేల జరిమానా విధించారు. ఎ-2, ఎ-3, ఎ-4లకు జీవిత ఖైదు, రూ.పది వేల జరిమానా విధించారు. జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి వీరికి జీవిత ఖైదు రెండుసార్లు విధించారు. ఈ కేసులో కోర్టులో సాక్ష్యాధారాలు సమర్పించడానికి జంగారెడ్డిగూడెం డిఎస్‌పి రవిచంద్ర, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, జంగారెడ్డిగూడెం సిఐ కృష్ణబాబు, తడికలపూడి ఎస్ఐ చెన్నారావు, టి.నర్సాపురం ఎస్ఐ జయబాబు, హెడ్ కానిస్టేబుల్ కొండలరావులు సహకరించారు. ఈ కేసులో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోనేరు సీతారాం, మరో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.వి.రామాంజనేయులు తమ వాదనలను న్యాయమూర్తికి వినిపించారు. నిందితులు హైకోర్టును ఆశ్రయించడం వల్ల ఈ కేసు తీర్పు ఆలస్యమైందని ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ తెలిపారు.

నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ

24న జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రవి, నేతలు

ప్రజాశక్తి - వేలేరుపాడు రూరల్

మండలంలోని శుద్ధగుంపు, మద్దిగట్ల గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. శివకాశిపురం గ్రామంలోని ఉపాధి పనుల వద్ద కూలీలను నేతలు పలుకరించి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి శుద్ధగుంపు గ్రామంలో నిర్వాసితులనుద్దేశించి మాట్లాడారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, ఆంధ్రుల జీవనాడి అని చెబుతున్నారుగాని నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో ప్రభుత్వాలు మారుతున్నా ఎటువంటి పురోగతి ఉండటం లేదన్నారు. ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యినట్లు ప్రభుత్వాలు చెబుతున్నా, పునరావాసం మాత్రం 10 శాతం మాత్రమే పూర్తవ్వడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్టు నిర్మించాలని చట్టాలు స్పష్టంగా చెబుతున్నా ప్రభుత్వాలు మాత్రం మొండి వైఖరిని అవలంబిస్తున్నాయన్నారు. 300 గ్రామాలకుగాను 30 గ్రామాల్లో నిర్వాసితులకు ఆర్‌అండ్ఆర్ పరిహారం ఇస్తే మిగతా 270 గ్రామాల్లోని నిర్వాసితులకు ఎప్పుడు పరిహారం చెల్లిస్తారో అర్థం కావట్లేదన్నారు. పది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీ ప్రకారమే నిర్వాసితులకు రూ.6.50 లక్షలు పరిహారం అందించారని, ఇది చాలా దారుణమని అన్నారు. కాంట్రాక్టర్లకు మాత్రం పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లిస్తున్నారని నిర్వాసితులు మాత్రం పాత ప్యాకేజీ అమలు చేయడం సరికాదన్నారు. మండలం యూనిట్‌గా తీసుకుని పరిహారం చెల్లించాలన్నారు. కటాఫ్ తేదీతో సంబంధం లేకుండా 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఈ నెల 24న ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వాసితుల సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్నామని, దీనికి నిర్వాసితులంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్, నాయకులు మడివి దుర్గారావు, కారం వెంకట్రావు, వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి కూలీ మృతి

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తుల రాస్తారోకో

భారీగా నిలిచిన ట్రాఫిక్



రహదారిపై రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - ముదినేపల్లి


ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి న్యాయం చేయాలంటూ గ్రామస్తులు శుక్రవారం రాత్రి పామర్రు - దిగుమర్రు జాతీయ రహదారిలో మండలంలోని కోడూరు రోడ్డు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోతో రహదారిపై భారీగా వందలాది వాహనాలు రాకపోకలు ఆరు కిలోమీటర్ల మేర నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం... మండలంలోని పెనుమల్లి గ్రామం నుంచి మినుము పంట నూర్పిడి చేసేందుకు కొందరూ కూలీలు ట్రాక్టర్‌పై వెళ్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌పై ఉన్న కొందరు దూకివేయగా, మండలంలోని సంకర్షణపురం గ్రామానికి చెందిన ముత్యాల చక్రవర్తి(32) అనే వ్యక్తి మినుము నూర్పిడి యంత్రం కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేసి చక్రవర్తిని గుడివాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే చక్రవర్తి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహం తీసుకుని గ్రామస్తులు సంకర్షణపురం ఆటోలో వస్తుండగా ముదినేపల్లి పోలీసులు కోడూరు రోడ్డు సమీపంలో ఆటోను అడ్డగించి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించాలని చెప్పారు. ఉదయం ఫిర్యాదు చేసినప్పటికీ రాని పోలీసులు ఇప్పుడెందుకు వచ్చారంటూ గ్రామస్తులు అనడంతో పోలీసులకు, గ్రామస్తుల మధ్య వాగ్వివాదం జరిగి రాస్తారోకోకు దారితీసింది. దీంతో గ్రామస్తులు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలంటూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ రాస్తారోకోలో సిపిఎం కృష్ణా జిల్లా నాయకులు ఆర్‌సిపి.రెడ్డి, కొండ చిన్నంమాధవ, తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. మృతునికి భార్య, రెండేళ్ల బాబు, ఏడాది పాప ఉన్నారు.

వంద పడకల ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలి

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి మండలానికే కాకుండా చుట్టుపక్కల ఐదు మండలాలకు ఉపయోగపడే వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల కన్వీనర్ పి.పాండురంగారావు అన్నారు. ప్రజాచైతన్య యాత్ర ముగింపు నేపథ్యంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యాన స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ప్రమద్వరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పూర్తి చేయకుండా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని, లేనిపక్షంలో ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల భూనిర్వాసిత రైతులకు ఎకరాకు రూ.40 లక్షలు పరిహారం చెల్లించాలన్నారు. రోడ్లపై గుంతల పూడ్చివేత కార్యక్రమం సగంలోనే నిలిచిపోయిందని, ఆ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కోరారు. పట్టణ నాయకులు ఎస్.సూర్యకుమార్ మాట్లాడుతూ పెద్దల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలన్నారు. అర్హులకు రేషన్‌కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, దీపం-2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో చాలా మందికి సొమ్ము ఖతాల్లో పడలేదని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవగురు సత్యనారాయణ, ఎం.వరలక్ష్మీదేవి, ఆర్.ధర్మారావు, కె.అనురాధ, వాసు, గోపలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న నేతలు

ప్రభుత్వ భూములు పంచాలని ధర్నా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

అర్హులైన పేదలకు ల్యాండ్ సీలింగ్, ప్రభుత్వ భూములు పంచాలని, అర్హులందరికీ ఇళ్ల స్థలాలివ్వాలని, రూ.పది లక్షలతో ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాచైతన్య యాత్రలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. తొలుత స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం చేపట్టిన ధర్నాకు జి.సూర్యకిరణ్ అధ్యక్షత వహించగా మండల కార్యదర్శి ఎం.జీవరత్నం మాట్లాడారు. ఎర్రకాల్వ ప్రాజెక్టు మిగులు భూముల్లో పేదలు ఐదు సంవత్సరాలుగా సాగు చేస్తున్నారని, వారికి ఏక్‌సాల్ పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. పేదలు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా పేదల సాగుకు భూములివ్వాలని ఆదేశించిందని, ఆ తీర్పును అమలు చేయాలని కోరారు. పంగిడిగూడెంలో 200 ఎకరాల ల్యాండ్ సీలింగ్ భూములు పేదలకు పంచాలని, గత పది సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నప్పటికీ భూస్వాములు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై పేదలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, తక్షణమే ఆ భూములు పేదలకు పంపిణీ చేయాలని కోరారు. కేతవరం గురవాయిగూడెం గ్రామంలో ల్యాండ్ సీలింగ్ భూములు తక్షణమే పేదలకు పంపిణీ చేయాలన్నారు. మైసన్నగూడెంలో సర్వేనెంబర్ 120/2లో ఐదెకరాల రాళ్లగుట్ట పోరంబోకు భూమిలో ఐదు కుటుంబాలు గత 20 సంవత్సరాల నుంచి కొబ్బరి మొక్కలు వేసుకుని జీవిస్తున్నాయని, తక్షణమే వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు. మండలంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, రూ.పది లక్షలతో ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన శ్మశాన స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, తక్షణమే సర్వే చేయించి చుట్టూ ప్రహరీ నిర్మించి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం పట్టిసపాలెం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. మండలంలో ఉపాధి హామీ పనులను పటిష్టంగా అమలు చేయడంలో ఎపిఒ, ఫీల్డ్ అసిస్టెంట్లు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, పే స్లిప్‌లు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్వాసితుల కాలనీ తాడువాయి కాలనీలో నీటి తాగునీరు, విద్యుత్, రోడ్లు సౌకర్యాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలన్నీ తక్షణం పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు మాట్లాడుతూ పట్టణంలో తాగునీరందించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారన్నారు. తక్షణమే టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. పండిగూడెం రోడ్లో అర్బన్ హెల్త్ సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని, పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కుక్కలు, పందుల బెడద నివారించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ స్లేవజోజికి అందజేశారు. దీనిపై ఆయన స్పందించి మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధర్నాలో జోడే సూర్యచంద్రరావు, అందుగుల ప్రభాకర్‌రావు, యాగంటి సీతాపతాన్ మస్తాన్, వామిశెట్టి నరసరావు, బొడ్డు రాంబాబు, బొక్క వెంకటేష్, వంగ గోపి, యు.సత్యనారాయణ, ఆర్.రామచంద్రరావు, కె.సుబ్బారావు, ఎం.అశోక్‌కుమార్, పి.చంటి తదితరులు పాల్గొన్నారు.



వినతి అందిస్తున్న నేతలు

మందుల దుకాణాల్లో తనిఖీలు



ఏలూరు స్పోర్ట్స్ : జిల్లాలో విజిలెన్స్, పోలీసు, డ్రగ్స్, ఈగల్ విభాగాల ఆధ్వర్యాన మందుల దుకాణాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. సంబంధిత వివరాల ప్రకారం జిల్లాలో ఏలూరు, నూజివీడు, ద్వారకాతిరుమల ప్రాంతాల్లో ఒకేసారి మందుల దుకాణాలపై నాలుగు విభాగాల అధికారులు దాడులు నిర్వహించారు. ఏలూరు నగరంలోని ఉదయ జనరిక్, సద్భావన మెడికల్స్, ద్వారకాతిరుమలలోని సంజీవిని మెడికల్స్, నూజివీడు ప్రాంతంలో సాయి బాలాజీ మెడికల్స్‌లో తనిఖీలు నిర్వహిం చారు. లెక్కలు చూపించకుండా ఎక్కువ శాతం మందులు అమ్ముతున్నట్లు గుర్తించారు. కాల పరిమితి ముగిసిన మందులను కూడా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీనిపై కేసులు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో భీమడోలు సిఐ యుజె.విల్సన్, ఏలూరు త్రీటౌన్ సిఐ కోటేశ్వరరావు, నూజివీడు రూరల్ సిఐ కొప్పిశెట్టి రామకృష్ణ, విజిలెన్స్ సిఐ ప్రసాద్‌కుమార్, ఎస్ఐ రంజిత్ కుమార్, నాగరాజు, విజిలెన్స్ డిఐ శ్రీనివాసరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జనని పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - ముసునూరు

ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని నివశిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు కోరారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన చేపట్టిన ధర్నాకు మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జి.రాజు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి ముసునూరు తహశీల్దార్ కార్యాలయ సమీపంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని విజ్ఞప్తి చేశారు. వారు పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు రుణం మంజూరు చేయాలన్నారు. మండలంలో 16 గ్రామాల్లో అసంపూర్ణంగా నిలిచిపోయిన జగనన్న కాలనీల్లోని ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆక్రమణల్లో ఉన్న చెరువులను కాపాడాలని, డ్రెయినేజీలు, వీధి దీపాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ కె.రాజకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్నిబోయిన శ్రీను, కృష్ణ, కంచర్ల శ్రీను, పేరుచర్ల మారేసు, కుప్పాల గోపమ్మ, దుర్గారావు, శ్రీను, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో నినదిస్తున్న నేతలు, ప్రజలు

భూ సమస్యలు పరిష్కరించాలి

శ్రీ రఘునాథ స్వామికి వేంపాడు అగ్రహారం రైతుల వినతి

నూజివీడు టౌన్ :భూ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని గొల్లపల్లి గ్రామంలో వేంపాడు అగ్రహారం భూములను సాగు చేస్తున్న రైతులు కోరారు. ఈ మేరకు శుక్రవారం శ్రీ రఘునాథ స్వామి వారికి వినతిపత్రం అందించారు. ముందుగా గ్రామంలోని ప్రధాన రహదారి సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందిన రైతులు అక్కడి నుంచి పాదయాత్రగా శ్రీ రఘునాథ స్వామి వారి ఆలయానికి చేరుకున్నారు. వేంపాడు అగ్రహారం భూముల సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వేంపాడు, అగ్రహారం భూములను సాగు చేస్తున్న సన్న, చిన్న కారు రైతులు నిమ్మగడ్డ నరసింహ, గోగినేని రఘుప్రసాద్, ధోనేటి శివాజీ మాట్లాడుతూ నూజివీడు మండలంలోని గొల్లపల్లి, మొర్సపూడి, మీర్జాపురం, దేవరగుంట గ్రామాలతోపాటు గన్నవరం నియోజకవర్గ పరిధిలోని బాపులపాడు మండలం కొత్తపల్లి, మల్లవల్లి గ్రామాల్లో వేంపాడు అగ్రహారం భూములు విస్తరించి ఉన్నాయన్నారు. ఈ భూముల్లో 70 శాతం మంది బడుగు బలహీన తరగతులకు చెందిన పేదలు వ్యవసాయం చేసుకుంటూ ఉన్నారని తెలిపారు. ఈ గ్రామాల్లోని అనేక కుటుంబాలు వేంపాడు అగ్రహారం భూముల సాగు పైనే ఆధారపడి జీవిస్తున్నట్లు వివరించారు. సుప్రీంకోర్టు 18 ఏప్రిల్ 1990లో ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా వేంపాడు భూములన్నిటిపై వార్షిక కౌలు చెల్లించాలని రాష్ట్ర దేవాదాయ శాఖకు చెందిన శ్రీ రఘునాథ స్వామి వారి ఆలయ అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వే భూముల్లో పదేళ్ల నుంచి మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, చిన్న సన్న కారు రైతులు భూమి మీద వారికున్న ప్రాథమిక హక్కును కోల్పోతున్నట్లు తెలిపారు. దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వేంపాడు అగ్రహారం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి సన్న చిన్న కారు రైతాంగానికి భూ హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన పెద్ద ఎత్తున కొనసాగుతుందన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

బ్యాంకుల సమ్మె వాయిదా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఈ నెల 24, 25 తేదీల్లో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ తలపెట్టిన బ్యాంకుల సమ్మె వాయిదా పడిందని పశ్చిమగోదావరి జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాస్‌మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్, ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, సెంట్రల్ లేబర్ కమిషన్ మధ్య జరిగిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ నెల 24, 25 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయని తెలిపారు.

ప్రజా చైతన్య యాత్ర జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో దీర్ఘకాలికంగా నిలిచిన సమస్యల పరిష్కార దిశగా ఈ ప్రజా చైతన్య యాత్ర చేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఎరవారిగూడెం నుంచి జీలుగుమిల్లి మధ్యలో ఉన్న వాగు వంతెన నిర్మించాలని, అలాగే ఆయకట్టు కర్మాగారం నిర్వహణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐటిడిఎ తాటియాకులగూడెం గ్రామంలో గంధం బోసు అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో బోసు తీవ్రంగా గాయపడి మృతి చెందాడని, ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జీలుగుమిల్లి మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, మండల కమిటీ సభ్యులు బిక్కిబొమ్మ కొండలరావు, సిరిబత్తుల సీతారామయ్య, కారం దుర్గ, తెల్లం శంకరుడు, గుడెల్లి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



జయంతి వేడుకల్లో ప్రముఖులు, విద్యార్థులు

మహనీయులు డాక్టర్ ఎంఆర్.అప్పారావు

ఘనంగా జయంతి వేడుకలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

కృష్ణా యూనివర్సిటీ డాక్టర్ ఎంఆర్.అప్పారావు పీజీ సెంటర్‌లో డాక్టర్ ఎంఆర్.అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఆర్.అప్పారావు చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నవీన లావణ్యలత పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎంఆర్.అప్పారావు సేవలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. డాక్టర్ ఎంఆర్.అప్పారావు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఈ వెనుకబడిన ప్రాంతాల్లోని పేద విద్యార్థులు చదువుకోవడం కోసం ఆయన ఏర్పరిచిన విద్యాసంస్థలు కొన్ని వేల మందిని మేధావులుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలను అధిరోహించేలా దోహదం చేసినట్లు వివరించారు. డాక్టర్ ఎంఆర్.అప్పారావు కొన్ని వేల ఎకరాలు పేదవారికి దానం చేశారని, ఆటువంటి త్యాగమూర్తి మన నూజివీడులో పుట్టడం మనందరి అదృష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ షేక్ అన్వర్ భాషా, టి.నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - ఏలూరు

గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని కోరుతూ రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా పంచాయతీ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర అడిషనల్ ప్రధాన కార్యదర్శి జె.శోభన్‌బాబు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల పనిభారం, పని ఒత్తిడి, జియోట్యాగింగ్ సర్వే నుంచి మినహాయింపు ఇచ్చి పంచాయతీ పరిపాలన సెక్రటేరియల్ పంచాయతీలను బలపరిచేందుకు వినతిపత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షులు వై.శివరామకృష్ణ, కార్యదర్శులు ఎస్.మణికుమార్, టివిఎన్.ప్రసాద్ పాల్గొన్నారు.



అధికారికి బొకే అందిస్తున్న సంఘం సభ్యులు

రూ.1.71 కోట్లతో శిలువ గట్టు మరింత అభివృద్ధి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

రూ.1.71 కోట్లతో నూజివీడులో శిలువ గట్టు రోడ్డును మరింత అభివృద్ధి చేయనున్నారు. అభివృద్ధి పనులకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిలువ గట్టుకు ఇరువైపులా వీధి దీపాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. శిలువ గట్టు తిరునాళ్లకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పక్కా గృహాలు నిర్మించాలని యానాదుల వినతి

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

తమకు ప్రత్యేకంగా నివాస స్థలాలు ఇప్పించి పక్కా గృహాలను ఏర్పాటు చేసి ఇవ్వాలని కోరుతూ కొయ్యలగూడెం యానాదులు కోరారు. ఈ మేరకు యానాదుల సంఘం ఆధ్వర్యంలో టిడిపి మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు గంగిరెడ్ల మేఘలాదేవిని ఆమె నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మేఘలాదేవి మాట్లాడుతూ సమస్యను పోలవరం ఎంఎల్ఎ బాలరాజు, ఏలూరు ఎంపి మహేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రభుత్వం అందించనున్న మూడు సెంట్ల భూమికి వారి పేర్లు ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ముసునూరు

సునీత విలియమ్స్ ధైర్య సాహసాలు విద్యార్థులు, బాలబాలికలందరూ అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు పివిఎన్.రామకృష్ణ అన్నారు. మండలంలోని రమణక్కపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర విశిష్టతగా అంతరిక్ష 'హెూమగామి' సునీత విలియమ్స్ చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, కొండయ్య, అన్నపూర్ణ, నాగరాజు, శ్రీదేవి పాల్గొన్నారు.

గంగానమ్మ విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని కృష్ణుడిద్దే సెంటర్ వద్ద ఉన్న గంగానమ్మ విగ్రహాలను ఎవలెల్లి రవిచంద్ర అనే వ్యక్తి గడ్డపలుగుతో పొడిచి తొలగించి, దేవుడు పటాలను విసిరివేసి ఈ స్థలం తనదని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ఎవలెల్లి రవిచంద్రను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అతను అమెరికాలో ఎంఎస్ చదివినట్లు, మైండ్ కొంచెం అప్‌సెట్‌లో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. పూర్తి విచారణ అనంతరం అన్ని విషయాలు తెలియపరుస్తామని తెలిపారు. గత వందేళ్లుగా గంగానమ్మను కొలుచుకుంటున్నామని, ఆలయానికి ఆనుకుని ఉన్న స్థల యజమాని కుమారుడు విగ్రహాలను పొడిచి తొలగించడం చాలా దారుణమని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

నేరాలు - ఘోరాలు

పొగాకు బ్యారన్ దగ్ధం

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి గ్రామానికి చెందిన వంటిపల్లి శ్రీనుకు చెందిన పొగాకు బ్యారన్‌లో పొందిన అప్పన్న కౌలుకు తీసుకుని పొగాకు క్యూరింగ్ చేస్తుండగా శుక్రవారం సాయంత్రం పొగాకు కర్ర పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో బ్యారన్ సామగ్రితో పాటు రూ.2.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోతున్నారు.

మాకు గుర్తింపు ఇవ్వడం లేదు..!

అధికారులపై సర్పంచులు, ఎంపిటిసి సభ్యుల ఆగ్రహం

రసాబాసగా చాట్రాయి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - చాట్రాయి

ప్రభుత్వం మారినప్పటి తమకు ఎటువంటి గుర్తింపు ఇవ్వడంలేదని సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి లంకా నిర్మల అధ్యక్షత వహించగా వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు హాజరయ్యారు. ఉపాధి హామీ చట్టం ఎపిఒ కె.లక్ష్మీకుమారి మాట్లాడుతుండగా కృష్ణారావుపాలెం గ్రామ ఎంపిటిసి సభ్యులు చింతగుంట్ల వెంకటేశ్వరరావు, జనార్ధనవరం గ్రామ ఎంపిటిసి సభ్యులు పోతిరెడ్డిపల్లి కృష్ణ కల్పించుకుని మాట్లాడుతూ తమకు గ్రామాల్లో ఏ పని చేస్తున్నారనే సమాచారం కూడా ఫీల్డ్ అసిస్టెంట్లు తెలపడం లేదన్నారు. అధికార పార్టీ నాయకులకు మాత్రమే సమాచారం ఇస్తున్నారన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజల చేత ఎన్నుకోబడిన తమను గుర్తించడం లేదని, అలాంటప్పుడు సర్వసభ్య సమావేశాలకు ఎందుకు తమను పిలుస్తున్నారని, తీర్మానాల ఆమోదం కోసం ఎందుకు మాతో సంతకాలు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచైనా ఉపాధి హామీ చట్టం అధికారుల్లో మార్పు కనిపించకపోతే సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరవుతామన్నారు. ఈ విషయమై ఎంపిడిఒ విజయలక్ష్మి వివరణ ఇస్తూ ఉపాధి హామీ సిబ్బందితో, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులతో ప్రత్యేక ముఖంగా సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి గ్రామాల్లో ఎలా ఎవరితో ఉండాలో చెప్పనున్నట్లు తెలిపారు. మండల ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కాలనీలో విద్యుత్ సరఫరా ఇవ్వకపోయినా లైట్లు బిగించమని చెప్పడంతో స్తంభాలకు లైట్లు బిగించి ఏళ్లు గడిచినా విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదన్నారు. దీంతో లైట్లు దొంగలు ఎత్తుకుపోతున్నారన్నారు. గ్రామాల్లో అధికార పార్టీకి చెందిన నాయకులు మట్టి, గ్రావెల్ నిత్యం తోలుతూనే ఉన్నారని, ప్రభుత్వం ఇచ్చిన రోడ్లకు మాత్రం అనుమతులు ఇవ్వకపోవడం ఏంటది ఆవేదన వ్యక్తం చేశారు. అంగనవాడీ భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ అధికారి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఎఇ సంజయ్ ఆయా శాఖల గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ గీత, వైద్యాధికారి విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యురాలు చెలికాని అనూష, గ్రామ సర్పంచులు వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి పేదలకు వరం

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు సిఎం సహాయనిధి ఒక వరం వంటిదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు పార్టీ కార్యాలయంలో 83 మంది లబ్ధిదారులకు రూ.47.14 లక్షల విలువైన సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను సిఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు.

ఉంగుటూరు : అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు సిఎం సహాయనిధి ఒక వరం వంటిదని ఉంగుటూరు ఎంఎల్ఎ ధర్మరాజు అన్నారు. నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో 33 మంది లబ్ధిదారులకు రూ.95,99,993 విలువైన సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ధర్మరాజు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా సిఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సిఎం సహాయ నిధి ఆదుకుంటుందన్నారు. మానవతా దృక్పథంతో సిఎం చంద్రబాబు దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారని వివరించారు.

అడవులను సంరక్షించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ అడవుల ప్రాముఖ్యత, అడవుల సంరక్షణ కోసం విద్యార్థులు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షిత: అనే నినాదం గురించి వివరించారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ విజయకుమార్, వృక్ష శాస్త్ర అధ్యాపకులు టివిఎస్.పద్మావతి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు.

ఇంగ్లీష్ పరీక్షకు 12 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - కలిదిండి

పదో తరగతి పరీక్షలకు మండలంలో ఏర్పాటు చేసిన ఐదు పరీక్షాకేంద్రాల్లో శుక్రవారం జరిగిన ఇంగ్లీషు పరీక్షకు 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది 177, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 263 మందికి 258, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 211 మందికి 208, భాస్కరరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 98 మందికి 97, కలిదిండి శశి హైస్కూల్‌లో 88 మంది 88 విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒ రవిప్రకాష్ తెలిపారు. మొత్తంగా 840 మందికి 828 మంది పరీక్షలు రాయగా 99 శాతం హాజరు నమోదైందని చెప్పారు.

ఏజెంట్ల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించాలి

కేంద్ర ప్రభుత్వానికి ఏలూరు ఎంపీ మహేష్‌కుమార్ విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఎల్ఐసి ఏజెంట్ల భద్రత, బీమా రంగ స్థిరత్వాన్ని కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే కమీషన్ మార్పులను రద్దు చేస్తూ, ఏజెంట్ల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు శుక్రవారం నివేదిక సమర్పించినట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కోట్లాది మంది భారత ప్రజల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పిస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరినటుల తెలిపారు. ఏజెంట్ల తగ్గుదలతో బీమా రంగ స్థిరత్వం మరింత దెబ్బతింటోందని ఎంపీ తన నివేదికలో వివరించారు.

పిహెచ్‌సిలకు ఫోమ్ బోర్డులు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు ఏలూరు పట్టణంలో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తల్లి నుంచి బిడ్డకు హెచ్‌ఐవి, సిఫిలిస్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించే ఫోమ్ బోర్డులను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఎం.నాగేశ్వరరావు, జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టిబి అధికారి చేతులమీదుగా తల్లి నుంచి బిడ్డకు హెచ్‌ఐవి, సిఫిలిస్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించే ఫోమ్ బోర్డులను స్థానిక పవర్‌పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందించారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్‌గా అంగులూరి సునీతకు కారుణ్య నియామక ఉత్తర్వులను ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ శుక్రవారం ఏలూరులోని జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ తాను జెడ్‌పి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇప్పటివరకు వివిధ కేడర్లలో 64 మందికి కారుణ్య నియామకాలు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ భీమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీ, విక్రయాలు చేస్తే చర్యలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

నాటుసారా తయారు చేసిన, విక్రయించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చింతలపూడి ఎక్సైజ్ సిఐ అశోక్ హెచ్చరించారు. మండలంలోని బంధంచర్ల సచివాలయంలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నవోదయం 2.0 నాటుసారా నిర్మూలన దిశగా ఆంధ్రప్రదేశ్ నినాదంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అశోక్ మాట్లాడుతూ నాటుసారా నిర్మూలనకు ప్రజలు సహకరించాలన్నారు. మాదకద్రవ్యాలు, నాటుసారా కలిగి ఉండడం చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడైనా సారా తయారీ, విక్రయ కేంద్రాలు ఉంటే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తహశీల్దార్ టి.సాయిబాబా మాట్లాడుతూ నాటుసారా తయారీ విక్రయాలు చేస్తూ పట్టుబడిన వారికి ప్రభుత్వ పథకాలు వర్తించవన్నారు.

ఉల్లాస్ వయోజన విద్యతో ఆర్థిక క్రమశిక్షణ

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలో ఉల్లాస్ వయోజన విద్య తరగతుల పర్యవేక్షణకు సిహెచ్.పోతేపల్లి, జి.కొత్తపల్లి గ్రామాల్లోని సెర్ప్ డిఆర్‌డిఎ (వెలుగు) సహకారంతో నడుస్తున్న సెంటర్లను రాష్ట్ర ఉల్లాస్ మేనేజర్ హాఫీజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉల్లాస్ వయోజన విద్య ద్వారా ప్రతి వయోజన మహిళ కుటుంబంలో సభ్యులు సంపాదించే ఆదాయంలో ఖర్చులు పోను పొదుపు ఎలా చేసుకోవాలో తెలుస్తుందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ వస్తుందన్నారు. జిల్లా నోడల్ ఆఫీసర్ సత్యనారాయణ, సెర్ప్ మండల హెచ్‌డి సీసీ ఆర్.గౌరీశంకర్, ఉల్లాస్ వాలంటరీ టీచర్లు తేజ, సుమ, భవాని, కవిత, విఒఎలు ఉన్నారు.

మా భూముల నుంచి ఆక్రమణదారులను తొలగించాలి

రెవెన్యూ అధికారులను దళిత రైతులు

ప్రజాశక్తి - ముదినేపల్లి

వైవాక దళితుల భూముల నుంచి ఆక్రమణదారులను వెంటనే తొలగించాలని వైవాక గ్రామ రైతులు రెవెన్యూ అధికారులను కోరారు. గతంలో వైవాక దళిత రైతులు ఆక్రమణదారులను తమ భూముల నుంచి తొలగించాలంటూ కలెక్టర్‌కు పెట్టిన అర్జీపై బడాబాబులు ఆక్రమించుకుని సాగు చేస్తున్న దళితుల భూములను మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, విఆర్ఒ నాగరాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడకు చేరుకున్న దళితులు రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ ఆక్రమణదారులను భూముల నుంచి తొలగించి భూమి అప్పగించాలని, తమ భూమిపై అన్ని హక్కులు కల్పించాలని రెవెన్యూ అధికారులను కోరారు.

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్. నెం. 182/2024

Between:

1. శ్రీ గొరుసు బాల హనుమాన్ రెడ్డి -వాది

మరియు

1. శ్రీమతి శీలంశెట్టి వి.లక్ష్మి, భర్త: బాలాజి, డోర్ నెం. 11-2-35/1, కడలివారి వీధి, త్రివేణి కాలేజ్ వెనుక, మండవల్లి చెలక, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా -ప్రతివాది

వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీపై దాఖలు చేసిన పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు దావా సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా దావా సమన్లు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, **ది. 04-04-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 04-04-2025

శ్రీమతి పి.తారాకుమారి
స్థలం: కొవ్వూరు — అడ్వకేట్, కొవ్వూరు
తేది:20-03-2025 — సెల్: 9494606498

నోటీసు

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఐ.ఎ. 402/2024

ఓ.యస్. నెం. 182/2024

Between:

1. శ్రీ గొరుసు బాల హనుమాన్‌రెడ్డి -పిటీషనరు/వాది

మరియు

1. శ్రీమతి శీలంశెట్టి వి.లక్ష్మి, భర్త: బాలాజి, డోర్ నెం. 11-2-35/1, కడలివారి వీధి, త్రివేణి కాలేజ్ వెనుక, మండవల్లి చెలక, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా -రెస్పాండెంటు/ప్రతివాది

పై నెంబరు ఐ.ఎ. జప్తు పిటీషన్‌లో రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున, శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం యీ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున, ది. 04-04-2025వ తేదీ ఉదయం గం॥ 10.00 లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయివున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి, మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: 04-04-2025

శ్రీమతి పి.తారాకుమారి
స్థలం: కొవ్వూరు — అడ్వకేట్, కొవ్వూరు
తేది:20-03-2025 — సెల్: 9494606498

గ్రామపంచాయతీ కార్యాలయము, వడ్లమాను

టెండరు ప్రకటన — తేది.21-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, వడ్లమాను గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 26-03-2025వ తేదీ ఉదయం 12.00 గంటలకు వడ్లమాను పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 3.00 గం॥లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	ట్యాంక్ ఆపరేటర్లు	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	ఎలక్ట్రీషియన్లు	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	స్వీపరు	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **పల్లగాని వెంకన్నబాబు**
గ్రామపంచాయితీ కార్యదర్శి, వడ్లమాను, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **జలసూత్రం లక్ష్మీకుమారి**
సర్పంచ్, వడ్లమాను గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతి కార్యాలయం, సానారుద్రవరం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.nill/2025 — తేది.18-03-2025

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, సానారుద్రవరం గ్రామ పంచాయితీ యందు 2025-26 సం॥నకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకు గాను సీల్డు టెండర్లు ది. 26-03-2025 తేది ఉదయం గం.10.30 ని॥లకు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పని వేళల యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పని వివరము	పని కాలము	ధరావత్తు
1	ట్యాంక్ వాచర్	01-04-2025 నుండి 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలం	రూ. 1000/- లేక సాల్వెన్సి
2	స్వీపర్	〃	〃
3	ఎలక్ట్రీషియన్	〃	〃

కార్యదర్శి వారి నోట్: *గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయితీ నిల్వలను బట్టి పేమెంట్ జరుపబడును.*

సం/- **శ్రీమతి నున్న రాజేశ్వరమ్మ**
సర్పంచ్, సానారుద్రవరం గ్రామపంచాయితీ, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **పి. సీతారామ్**
గ్రామపంచాయితీ కార్యదర్శి, సానారుద్రవరం, కలిదిండి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, ప్రగడపల్లి, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

టెండరు నోటీసు

రి.క. నెం.1/2025 — తేది.21-3-2025

ఏలూరు జిల్లా, పోలవరం మండలం, ప్రగడపల్లి గ్రామపంచాయతీకి 2025-2026 సం॥నకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువన తెల్పిన వివిధ సేవలు నిర్వహించుటకు మరియు వివిధ రకాల సామాగ్రి సప్లయి చేయుటకు సంబంధించిన సీల్డు టెండర్లు ది. 25-03-2025వ తేదీ మధ్యాహ్నం గం॥ 2.00 లకు గ్రామపంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00లకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరం	పోస్టుల సంఖ్య	ధరావత్తు రూ.లలో
1	ట్యాంకు ఆపరేటరు పోస్టులు	07	50/-
2	క్లాప్ మిత్రా	03	50/-
3	క్లాప్ మిత్రా & Shed	01	50/-
4	ఎలక్ట్రీషియన్	01	50/-
5	ముగ్గు, బ్లీచింగ్ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
6	వాటర్ వర్క్ సామాగ్రి సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
7	PH ఆర్టికల్స్ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
8	వీధి దీపములు విడి భాగములు సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-
9	పారిశుధ్య సిబ్బందికి స్టేషనరీ సప్లయి చేయుటకు 2025-2026 సం.నకు టెండరు పిలుచుట		100/-

సం/- **వి. రాజు కుమార్,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి - ప్రగడపల్లి, పోలవరం మండలం, ఏలూరు జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, చెరుకుమిల్లి

టెండరు నోటీసు

రి.క. నెం./2025 — తేది.21-3-2025

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చెరుకుమిల్లి గ్రామపంచాయితీకి 2025-2026 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2025 నుండి 31-3-2026 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 26-03-2025 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల నుండి స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 2 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు

నోట్: *గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.*

సం/- **ఎస్. శంకరం,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, చెరుకుమిల్లి
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, సిద్ధాపురం

టెండరు నోటీసు

రి.క. నెం./2025 — తేది.21-3-2025

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, సిద్ధాపురం గ్రామపంచాయితీకి 2025-2026 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2025 నుండి 31-3-2026 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2025 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల నుండి స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ. 50/-లు
4	వాటర్ వర్క్సు సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: *గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.*

సం/- **బి.సతీష్** (ఇన్‌ఛార్జ్), పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి, సిద్ధాపురం,ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, భీమలాపురం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా

టెండరు నోటీసు — తేది.21-3-2025

పశ్చిమగోదావరి జిల్లా, ఆచంట మండలం, భీమలాపురం గ్రామపంచాయతీ పరిధిలో 2025-2026 సం॥రం ఈ క్రింది తెలిపిన ప్రకారము ది. 01-04-2025వ తేది నుండి 31-3-2026వ తేది వరకు అనగా ఒక సం.రం.నకు కాల పరిమితి కాంట్రాక్టు పద్ధతి పై పనిచేయుటకు మరియు ఈ దిగువ ఐటంలకు సంబంధించి సామానులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 29-03-2025 తేదిన ఉదయం 11.00 గంటలకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, లేక వారిచే అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం. 12.30 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. డిపాజిట్లు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	ఐటం వివరం	పోస్టుల సంఖ్య	ధరావత్తు రూ.లలో
1	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన నీటి సరఫరా పనులు నిర్వహణ కొరకు	1	రూ. 100/-
2	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన పారిశుధ్య పనులు నిర్వహణ కొరకు	3	రూ. 100/-
3	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను కాంట్రాక్టు పద్ధతిన వీధి లైట్స్ పనులు నిర్వహణ కొరకు	1	రూ. 100/-
4	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను ఎలక్ట్రికల్ సామానులు సరఫరా		రూ. 100/-
5	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను ప్రజా ఆరోగ్య సామాగ్రి సామానులు సరఫరా		రూ. 100/-
6	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను నీటి సరఫరా సామాగ్రి సామానులు సరఫరా		రూ. 100/-
7	2025-2026 ఆర్థిక సం॥రం నకు గాను స్టేషనరి బుక్స్ అండ్ పామ్స్ సామానులు సరఫరా		రూ. 100/-

సం/- **శ్రీ యస్. సురేష్,** పంచాయతి కార్యదర్శి
గ్రామపంచాయతి - భీమలాపురం, ఆచంట మండలం, ప॥గో॥జిల్లా